


epaper. aksharakalam. com


# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 94 | 20-06-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

2 లో..

## ఘనంగా యంగ్ ఇండియా వెల్కమ్

# కిట్స్ పంపిణీ కార్యక్రమం..

హైదరాబాద్:

ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ, డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రూ.50.73కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అందులో రూ.36.65కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ.14.08కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో



## మెకెదాటు డ్యామ్

# నిర్మాణం కుదరదు

### కావేరి డెల్టా రైతులకు తీరని నష్టం

### కర్నాటక తీరుకు నిరసనగా తమిళ అసెంబ్లీలో తీర్మానం

కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలను తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకించింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది.

2

## సింగరేణి సమస్యలు

# పరిష్కరించాలి

### నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి

### బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు

### టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు



2

'బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



2

## సింగరేణిపై బిజెపి చిల్లర రాజకీయాలు

సింగరేణిపై బీజేపీ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకో వాలని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు.



హైదరాబాద్‌లో

## కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ దాడులు

వార్త 2లో

## పాత అడ్మిట్

# కార్డులు చెల్లవు

### వాట్సాప్ ద్వారా సచారం తెలుసుకునే వీలు

### నీట్ విద్యార్థులకు ఎన్‌టిఏ కీలక సమాచారం

న్యూఢిల్లీ,

నీట్ అడ్మిట్ కార్డులపై ఎన్‌టీఏ కీలక ప్రకటన చేసింది. అడ్మిట్ కార్డులను ఇప్పటికే డౌన్‌లోడ్ చేసుకున్నవారు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. కొత్త అడ్మిట్ కార్డులను ఇంకా డౌన్‌లోడ్ చేసుకోని విద్యార్థుల కోసం ఎన్‌టీఏ నుంచి ఎస్‌ఎమ్‌ఎస్, ఈ-మెయిల్, వాట్సాప్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. మే 3 నాటి పాత అడ్మిట్ కార్డులు ఇకపై చెల్లవని స్పష్టం చేసింది. కొత్త అడ్మిట్ కార్డ్‌లను అధికారిక వెబ్‌సైట్ నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. పలువురు విద్యార్థుల కోరిక మేరకు వారు కోరిన నగరాల్లో కొత్త పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. నీట్ 2026 అభ్యర్థుల కోసం ఎన్‌టీఏ వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. జూన్ 21 ఆదివారం జరగబోయే నీట్ రీ-ఎగ్జామినేషన్ సమాచారం ఇకపై నేరుగా వాట్సాప్ ద్వారా అభ్యర్థులకు అందనుంది. 91- 78279 80287 నంబర్ నుంచి మాత్రమే అధికారిక సమాచారం వస్తుందని ఎన్‌టీఏ వెల్లడించింది. బ్లూ టిక్ లేని నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దని విద్యార్థులను హెచ్చరించింది.



2

## దేశీయ మార్కెట్లో

# బంగారం ధరలు పతనం

దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు దిగొచ్చాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు చల్లారడం, చమురు ధరలు పడిపోవడం వంటి పరిణామాలతో ఈ లోహాలకు డిమాండ్ తగ్గింది. దీంతో వీటి ధరలు కాస్తా తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్ మార్కెట్‌లో శుక్రవారం 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,49,270గా ఉంది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.3000కు పైనే తగ్గింది.

## మూసీ రివర్‌ఫ్రంట్‌కు కేంద్రం

# గ్రీన్ సిగ్నల్



2

### అనుమతులు ఇస్తూ రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ

### రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి అప్పగింత

### అనుమతులపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం

### కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కృతజ్ఞతలు



2

## మైనర్ల డ్రైవింగ్‌ను

# క్షమించేది లేదు

### స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత

### స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్

## జిమ్‌లపై పోలీసుల దాడులు

### శరీరాకృతి కోసం స్టైరాయిడ్స్ వినియోగం

హైదరాబాద్,

నగరంలోని పలు జిమ్‌లపై ఏసీపీ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇటీవల జిమ్‌లలో వరుసగా యువకులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనల నేపథ్యంలో పోలీసులు రంగంలోకి దిగారు. శరీరాకృతి కోసం స్టైరాయిడ్లను విచక్షణారహితంగా వాడటం వల్ల తీవ్రమైన గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు హైదరాబాద్‌లోని పలు జిమ్‌లలో వరుసగా తనిఖీలు చేస్తున్నారు. శుక్రవారం కుల్సుంపురా, టప్పాచబుత్ర, గుడిమల్కాపూర్ ప్రాంతాల్లోని జిమ్‌లలో పోలీసుల ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో శరీరాకృతి కోసం యువత యధేచ్ఛగా స్టైరాయిడ్ ఇంజెక్షన్లు, మాత్రలు వాడుతున్నట్లు గుర్తించారు. జిమ్‌లలో యువకులను కలిసిన ఏసీపీ.. స్టైరాయిడ్ల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. షార్ట్‌కట్ పద్ధతులను వదిలి, సహజ పద్ధతుల్లోనే ఫిట్‌నెస్ సాధించాలని యువతకు పోలీసులు సూచనలు చేస్తున్నారు.

# మూసీ రివర్‌ఫ్రంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### అనుమతులు ఇస్తూ రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ

### రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి అప్పగింత

### అనుమతులపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం

### కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కృతజ్ఞతలు





హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు పడింది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అమలుకు కేంద్రం నుంచి అధికారిక అనుమతి లభించింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్'గా అభివృద్ధి చేయడానికి వర్కింగ్ పర్మిషన్‌ను మంజూరు చేసింది. రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగానికి అనుమతిచ్చింది. ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని భూమిలో అభివృద్ధి పనులకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ నుండి కీలక అనుమతులు లభించాయి. హైదరాబాద్‌లోని బాపు ఘాట్ వద్ద నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులకు రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కీలకమైన క్లియరెన్స్ లభించడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో సహకరించి, అనుమతులు మంజూరు చేసినందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర రక్షణ శాఖ , ఇండియన్ ఆర్మీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ నది పునరుజ్జీవనం , రివర్‌ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు రావడం ఒక కీలక మైలురాయి అని అభివర్ణించారు. బాపు ఘాట్ పరిసర ప్రాంతాలలో ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం వల్ల మూసీ పరివాహక ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాన్ని కేవలం ఒక నదిలా కాకుండా.. అద్భుతమైన పర్యావరణ, సాంస్కృతిక , గొప్ప ప్రజా ఆస్తిగా మార్చడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా హైదరాబాద్ నగరానికి ఒక సరికొత్త పర్యాటక హంగులు తోడవుతాయని, పర్యావరణ రక్షణకు కూడా ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన ఈ గ్రీన్ సిగ్నల్‌తో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులు మరింత వేగంగా ముందుకు సాగనున్నాయి.మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో ఇదో మైలురాయన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పర్యావరణ, సాంస్కృతిక, ప్రజా ఆస్తిగా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మెకెదాటు డ్యామ్ నిర్మాణం కుదరదు

### కావేరి డెల్టా రైతులకు తీరని నష్టం

### కర్నాటక తీరుకు నిరసనగా తమిళ అసెంబ్లీలో తీర్మానం

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలను తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకించింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన సందర్భంగా మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కావేరి నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న రాష్ట్రాల ఆమోదం లేకుండా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీలులేదని, ఈ విషయమై కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరులకు శాఖకు ఆదేశాలివ్వాలని మోదీని కోరారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదానికి దారి తీసిన మేకెదాటు ప్రాజెక్ట్‌పై తమిళనాడు అసెంబ్లీలో కీలక తీర్మానం జరిగింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కర్ణాటక ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ తుది అవార్డుతో పాటు.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ, సాంకేతిక అనుమతులు సహా ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి అనుమతులూ ఇవ్వొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి కాంగ్రెస్, వీసీకే, ఇతర పార్టీలు మద్దతు తెలిపాయి.

## దేశీయ మార్కెట్లో బంగారం ధరలు పతనం

### పదిగ్రాములపై 3వేలకు పైగా దిగివచ్చిన ధరలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు దిగొచ్చాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు చల్లారడం, చమురు ధరలు పడిపోవడం వంటి పరిణామాలతో ఈ లోహాలకు డిమాండ్ తగ్గింది. దీంతో వీటి ధరలు కాస్తా తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్ మార్కెట్‌లో శుక్రవారం 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,49,270గా ఉంది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.3000కు పైనే తగ్గింది. ఇక, కేజీ వెండి ధర రూ.2.37లక్షలు పలికింది. వెండి ధర ఒక్క రోజే రూ.8,600 తగ్గడం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఈ లోహాల ధరలు దిగొచ్చాయి. ఔన్సు పుత్తడి ధర 4,139 డాలర్లు, ఔన్సు వెండి ధర 63.85 డాలర్లుగా ఉంది. కమొడిటీ ఎక్స్ఛేంజీ మార్కెట్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ. 1.46 లక్షలకు పడిపోయింది. సిల్వర్ ఫ్యూచర్స్ ధర రూ.2.30లక్షలుగా కొనసాగుతోంది. అమెరికా–ఇరాన్ యుద్ధం ముగియడం, ఫెడ్ ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లు కోలుకున్నాయి. అటు డాలర్‌తో పోలిస్తే మన కరెన్సీ రూపాయి విలువ కూడా బలపడుతోంది. చమురు ధరలు యుద్ధం మునుపటి స్థితికి దిగొస్తున్నాయి. ఈ కారణాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపిస్తున్నాయని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. అటు దేశీయంగానూ కొనుగోళ్లు తగ్గడం కూడా వీటి ధరల పతనానికి కారణమవుతున్నట్లు పేర్కొంటున్నారు.

## సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

### నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి

### బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు

### టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

పెద్దపల్లి, అక్షరకలం ప్రతినిధి

'బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

## సింగరేణిపై బిజెపి చిల్లర రాజకీయాలు

### అక్కడ పర్యటించే హక్కు ఆ నేతలకు లేదు

### ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సింగరేణిపై బీజేపీ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. సింగరేణి సంస్థపై మాట్లాడే నైతిక అర్హత గానీ, అక్కడ పర్యటించే హక్కు గానీ బీజేపీకి ఎంతమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. బొగ్గు బ్లాకులను ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ నాయకులు.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని సింగరేణికి వెళ్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ చర్యల ద్వారా బీజేపీ ఎంతటి దౌర్భాగ్య స్థితిలో ఉందో స్పష్టంగా అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. సింగరేణి సంస్థను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు పన్నుతున్నాయని అద్దంకి దయాకర్ ఆరోపించారు. పైకి మాత్రం వేర్వేరుగా నటిస్తున్నప్పటికీ.. ఈ రెండు పార్టీలు రాజకీయ మిత్రులని విమర్శించారు. సింగరేణిని చుట్టుముట్టి ఇరు పార్టీలు చేస్తున్నవి కేవలం రాజకీయాలేనని మండిపడ్డారు. దేశంలో బొగ్గు గనులను ప్రైవేటీకరిస్తున్న విధానంపై, సింగరేణిని ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై కిషన్ రెడ్డి తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న బీజేపీకి, బొగ్గు నిల్వలపై మాట్లాడే అర్హత ఎక్కడిదని నిలదీశారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ ముప్పు నుంచి కాపాడింది, నిరంతరం ఆదుకుంటున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

## నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం

### ఢీకొన్న రెండు కార్లు...ముగ్గురు మృతి

### మృతుల్లో తండ్రీ కొడుకులు

నల్లగొండ,

నల్లగొండ జిల్లాలోని పెద్దవూర మండలం రామన్నగూడెం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. రెండు కార్లు పరస్పరం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో తండ్రీకొడుకులతో పాటు మరొకరు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

### స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత

### స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవా లని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

## హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ దాడులు

### ప్రముఖ హోటళ్లలో కుళ్లిన చికెన్ గుర్తింపు

### పలు రెస్టారెంట్లకు నోటీసులు జారీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల స్పెషల్ డ్రైవ్ కొనసాగుతోంది. హోటల్స్, రెస్టారెంట్లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 45 ప్రముఖ ఫుడ్ లే అవుట్లు, 8 పన్నీర్ తయారీ కేంద్రాలపై దాడులు చేశారు. మరో రెండు రోజులపాటు ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు కొనసాగనున్నాయి. ఈ దాడుల్లో రెస్టారెంట్లు, హోటల్స్ కిచెన్స్‌లో అధ్వానమైన పరిస్థితులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. జూబ్లీహిల్స్, మాదాపూర్‌లోని ప్రముఖ రెస్టారెంట్లలో రోజుల తరబడి కుళ్లిన చికెన్, పన్నీర్ ఉన్నట్లు సోదాల్లో బయటపడింది. దీంతో దాదాపు 20 రెస్టారెంట్లకు అధికారులు పెనాల్టీలు, నోటీసులు జారీ చేశారు. బేగంబజార్, కాటేదాన్ ప్రాంతాల్లో పన్నీర్ తయారీ కేంద్రాలపై దాడులు చేయగా.. అక్కడి వాతావరణం చూసి అధికారులే షాక్‌కు గురయ్యారు. గంజి పొడి, జంతువుల కొవ్వు ఉపయోగించి పన్నీర్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ అధికారుల నేతృత్వంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. పాతబస్తీలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై హెచ్ ఫాస్ట్ దాడులు నిర్వహించింది. వాడిన ఆయిల్‌ను పదేపదే వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అత్యంత ప్రమాదకర రసాయనాలతో సాస్ తయారుచేసి విక్రయాలు జరుపుతున్నట్లు తేలింది. కుళ్లిన కూరగాయలతో సమోసాలు, ప్రమాదకర స్థితిలో ÷–రెడ్ చికెన్ తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఫాస్ట్‌ఫుడ్ తయారీ గోదామును పోలీసులు మూసివేశారు.

## ఘనంగా యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ కార్యక్రమం..

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ, డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రూ.50.73కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అందులో రూ.36.65కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ.14.08కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను రేవంత్ ప్రారంభించారు.

**శంకుస్థాపనల వివరాలు..**

రూ.10కోట్లతో రంగారెడ్డి జిల్లా కొందుర్గ్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.10కోట్లతో సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియం ఆధునికీకరణకు కొబ్బరికాయ కొట్టారు. అలాగే రూ.4కోట్లతో నారాయణపేట్ జిల్లా నర్వలో మినీ స్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.4కోట్లతో వనపర్తి జిల్లా ఆత్మకూర్‌లో మల్టీ పర్పస్ స్టేడియం, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్టుల నిర్మాణం, క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.3.50కోట్లతో కామారెడ్డి జిల్లా గాంధారి, రూ.2.65కోట్లతో మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మినీ స్టేడియాలకు భూమిపూజ చేశారు. రూ.2.50కోట్లతో నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం ఉట్కూరులో వాలీబాల్, కబడ్డీ కోర్టుల నిర్మాణానికీ కొబ్బరికాయ కొట్టారు సీఎం రేవంత్.

## భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయే రైతులకు పరిహారం అందించి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.

వనపర్తి జూన్ 19 ప్రతినిధి అక్షర కలం వై రమేష్

జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయే రైతులకు ఆమోదయోగ్యమైన పరిహారం అందించి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ నిర్మాణంలో భాగంగా తూముకుంట, సంగినేనిపల్లి గ్రామాల పరిధిలో భూసేకరణ అంశంపై సంబంధిత గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్




అధ్యక్షతన జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లింకు కెనాల్ పరిధిలోని 90 ఎకరాల భూముల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు భూ సేకరణ అంశానికి సంబంధించి తమ అభిప్రాయాలను అధికారుల ముందు వెల్లడించారు. లింక్ కెనాల్ నిర్మాణం కోసం వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట, సంగినేనిపల్లి గ్రామాల పరిధిలో సేకరించనున్న 90 ఎకరాలకు సంబంధించి తమ గ్రామాలకి చెందిన చిన్న, సన్నకారు రైతులే ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. తామంతా కేవలం వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నామని, భూములు కోల్పోతే తమకు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు ఎకరానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా రూ.11.50 లక్షలు కాకుండా, పెద్ద మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని విన్నవించారు. ప్రభుత్వం న్యాయపరమైన పరిహారం అందించి తమను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ముందు సింగోటం వైపు నుండి భూసేకరణ ప్రారంభించి తమ వద్ద చేయాలని రైతులు అధికారులను కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింక్ కెనాల్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోనున్న రైతుల అభిప్రాయ సేకరణ కోసమే ఈ జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అక్షరకలం

# బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు నూతనంగా టిపిసిసి సెల్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడమంచి సహదేవుడు ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించిన బేడ బుడగజంగాలు..



జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు టిపిసిసి ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికై మొదటిసారిగా గద్వాల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. బిజెహెచ్ పిఎస్ జోగులాంబ గద్వాల్ జిల్లా మాజీ అధ్యక్షుడు సిరిగిరి కృష్ణ అధ్యక్షతనలో ఈ యొక్క కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి గొప్ప గొప్ప పదవులు చేపట్టలని ఇంకా రాబోయే కాలంలో ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీలుగా నామినేట్ పోస్టుల్లో మన జాతి బిడ్డలు ఎదగాలి మునుముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ అసెంబ్లీలో మన వాయిస్ వినిపించాలని మనకు ఇచ్చిన రిజర్వేషన్లలో మన వాటా ఒకటి నుండి రెండు వరకు పెంచుకోవాలని ఇంకా ఉన్నతమైన పదవులు చేపట్టాలని రాష్ట్రం నలువైపులా ప్రతి ఒక్క బేడ బుడగంగాలని కలుపుకుని ముందుకు వెళ్లాలని మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి తెలంగాణ గౌరవ అధ్యక్షుడు కళ్యాణం సోమయ్య, నాగేష్, సవారి, పరశురాం, రాజు, పెద్ద బిసి, శ్రీరామ్, శీను, వెంకటేష్, కృష్ణ , గోపాల్, రాజు, శీను, పాల్గొన్నారు.

# ఆటో--ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థి మృతి

**ఇద్దరికి గాయాలు.. ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**



మహబూబ్‌నగర్, జూన్ 19. అక్షర కలం : మహబూబ్‌నగర్--కోస్గి రోడ్డులోని చిన్నదర్పల్లి సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందగా, ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. పరిగి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, ఆటో ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 15 ఏళ్ల విద్యార్థి సంపంగి చరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో ఆటో డ్రైవర్ రామాంజనేయులుతో పాటు పెద్దదర్పల్లికి చెందిన తల్లి, కుమార్తెకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

**డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ డి. జానకి**

మహబూబ్‌నగర్, జూన్ 19:




మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖతో పాటు వైద్య ఆరోగ్య శాఖ, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని డి-అడిక్షన్ సెంటర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డి-అడిక్షన్ సెంటర్‌లో అందుతున్న వైద్య సేవలను పరిశీలించిన ఎస్పీ, ఆసుపత్రి వైద్యులతో సమావేశమై చికిత్స కోసం వచ్చే బాధితుల సంఖ్య, వారికి అందిస్తున్న వైద్య సేవలు, కౌన్సెలింగ్ విధానం, చికిత్స అనంతరం వారి ప్రవర్తనలో వస్తున్న మార్పులు, పునరావాస చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే చికిత్స పొందుతున్న వారితో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ సేకరించారు. మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారిని నేరస్తులుగా కాకుండా, చికిత్స మరియు సరైన మార్గదర్శకత్వం అవసరమైన బాధితులుగా చూడాలని ఎస్పీ సూచించారు. సమయానికి చికిత్స, సమర్థవంతమైన కౌన్సెలింగ్, కుటుంబ సభ్యుల మద్దతుతో వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం సాధ్యమవుతుందని తెలిపారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జిల్లాలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర, డీఎస్పీ రమణారెడ్డి, సైకియాట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిల్ రాజ్, ఆర్ఎంఓ డాక్టర్ దుర్గా, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ కనెక్టింగ్‌తో ప్రజల్లో చైతన్యం

**వాహన తనిఖీల్లో 42 వాహనాల స్వాధీనం**

మహబూబ్‌నగర్, జూన్ 19: ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి, పోలీసు-ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా మహబూబ్‌నగర్ రూరల్ పోలీసులు కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దివిటిపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టగా, సరైన పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత



యజమానులు చట్టబద్ధమైన పత్రాలు సమర్పించిన అనంతరం వాహనాలను తిరిగి అప్పగిస్తామని అధికారులు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎస్పీ డి. జానకి పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజలు పోలీసు శాఖతో సమన్వయం కలిగి నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీ నాయక్, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కార్డుల కోసం మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు లేబర్ కార్డుల నమోదు లేదా పునరుద్ధరణ కోసం మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని జిల్లా లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం గద్వాల మండలంలోని నది అగ్రహారం గ్రామంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల నమోదు, పునరుద్ధరణ, సంక్షేమ పథకాలు మరియు కార్మికుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, గత 12 నెలల్లో కనీసం 90 రోజులు భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిధిలోని 54 రకాల నిర్మాణ వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులు సభ్యత్వం పొందడానికి అర్హులని వివరించారు. నమోదైన కార్మికులకు ప్రసూతి సహాయం, వివాహ సహాయం, విద్యా సహాయం, ప్రమాద/సహజ మరణ పరిహారం, అంత్యక్రియల ఖర్చులు తదితర సంక్షేమ పథకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. కార్మికులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నంబర్, ఫోటోలు, ఉపాధి ధ్రువీకరణ పత్రంతో సమీప మీ సేవ కేంద్రంలో రూ. 110 సేవా రుసుము చెల్లించి రసీదు తీసుకుని, కలెక్టరేట్ గది నెం. 23 లోని జిల్లా లేబర్ కార్యాలయంలో నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. సహజ మరణం మరియు ప్రమాద మరణానికి సంబంధించిన క్లెయిమ్‌ల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం ట్రైల్ బ్లేజర్ (ఆఖ్రీరిఖుఅబి దీశ్రీఖఓవతీ) ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పగించినట్లు తెలిపారు. ఈ క్లెయిమ్‌లకు సంబంధించిన నామినీలు మరియు అర్హులైన కుటుంబ సభ్యులు అవసరమైన పత్రాలతో జిల్లా లేబర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ట్రైల్ బ్లేజర్ కంపెనీ ప్రతినిధి కార్తీక్ (మొబైల్: 7331119174) ను సంప్రదించి క్లెయిమ్ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని వివరించారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో మోసాలకు పాల్పడుతున్న మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నా నేరుగా జిల్లా లేబర్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామంలోని నిర్మాణ కార్మికులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుంది..,

**- మెదక్ జిల్లా టి యు డబ్ల్యూ జే శంకర్ దయాల్ చారి....**



మెదక్ /కొల్చారం జూన్ 19 (అక్షర కలం):-

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం గా టి యు డబ్ల్యూ జే యూనియన్ పనిచేస్తుందని జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి అన్నారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లో ప్రసిద్ధ జైన ఆలయం వద్ద శుక్రవారం టి యు డబ్ల్యూ జె యూనియన్ లో సభ్యత్వ నమోదు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శంకర్ దయాల్ చారితోపాటు, టీయూడబ్ల్యూజే నాయకులు తిమ్మన్నగారి శ్రీధర్, సంతోష్ హాజరయ్యారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు శంకర్ దాదా చారి మాట్లాడుతూ టి యు డబ్ల్యూ జే పాత్రికేయుల సంక్షేమానికి, అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు చౌరిగారి నాగభూషణం , బిక్షపతి నేత, రామకృష్ణ గౌడ్, (ముత్తయ్య) ప్రవీణ్, అశోక్ గౌడ్, రాజు, రమేష్ , భూపాల్ , నవీన్, వంశీ, శ్రీధర్, అనిల్ , చారి, భూమయ్య , శ్రీశైలం పురుషోత్తం, యేసురత్నం, నరసింహులు, శ్రీను, గోపాల్, లక్ష్మీనారాయణ, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్...

మెదక్/ కొల్చారం జూన్ 19(అక్షర కలం):-



విద్య ద్వారానే ఉన్నత శిఖరాలనుఅధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. శుక్రవారం బడావత్ రాఘవేందర్,హవేలీఘనపూర్ మండలం పోచంరాల్ తండాకు చెందిన విద్యార్థి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూరుగుపల్లిలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని, బీసీ హాస్టల్‌లో నివసిస్తూ విద్యను అభ్యసించాడు. పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించినందుకు, జిల్లా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ కాలేజెస్ ( ఏబిసి) పథకం ద్వారా హైదరాబాద్ బోడుప్పల్‌లోని ఎస్. ఆర్. జూనియర్ కళాశాలలో ఉచిత సీటు పొందాడు. ప్రభుత్వ సహకారంతో ఇంటర్మీడియట్ విద్యను విజయవంతంగా పూర్తి చేశాడు. తెలంగాణ ఈఏపీసెట్ (ఎఅపసెట్ ) పరీక్షలో సుమారు 2000 లోపు ర్యాంకు సాధించాడు. జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించి, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో కూడా మంచి ప్రతిభ కనబరిచాడు. ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ వారణాసి ( బిహెచ్ఇయు ) లో కంప్యూటింగ్ అండ్ మ్యాథమెటిక్స్ బ్రాంచ్‌లో ప్రవేశం పొందాడు. ఈ సందర్భంగా విద్యార్థి నేడు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ నుమర్యాదపూర్వకంగా కలిశాడు. కలెక్టర్ మారుమూల గ్రామం నుంచి ఐఐటీ వారణాసి వరకు అతని విద్యా ప్రస్థానాన్ని అభినందిస్తూ, ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం తరఫున అందించడానికి సిద్ధంగా ఉన్నామనితెలిపారు. చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని, విద్య ఒక మనిషిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందని విద్యార్థికి సూచించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ అంబాదాస్ రాజేశ్వర్ , జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు ఏఎస్ఓ నవీన్, జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి మురళీమోహన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగుపల్లి పాల్గొన్నారు.

## నీట్ (యూజీ)--2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి....

**- అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

మెదక్ /కొల్చారం జూన్ 19(అక్షర కలం):-



జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ లో నిర్వహించనున్న నీట్ (యూజీ)--2026 పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 01 పరీక్షా కేంద్రాశీలో మొత్తం 481మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు ఆధార్ కార్డు / పాన్ కార్డు / పాస్‌పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో పారదర్శక (ట్రాన్స్‌పరెంట్) నీటి బాటిల్ మాత్రమే పాటించాల్సిన సూచనలు ( డి ఓ ఎస్ ) అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి. పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి. నిషేధిత వస్తువులు ( డి ఓ ఎన్ టి ఎస్ )

స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దు. ఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదు అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం , బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు, గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు. పై పేర్కొన్న వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. పరీక్షా గదిలో మొబైల్ ఫోన్ లేదా ఇతర నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి అభ్యర్థిత్వం (ఖుఅఎఆఖ్బతీవ) రద్దు చేయబడటంతో పాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకు కూడా అనర్హుడిగా ప్రకటించబడతారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

నీట్ (యూజీ)--2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష కోసం పోలీస్ శాఖ నుండి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ప్రశాంతంగానిర్వహించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ , మెదక్ ఆర్డిఓ రమాదేవి , డీఎస్పీ ప్రసన్నకుమార్ సంబంధిత రెవిన్యూ, పోలీస్, వైద్య, తపాలా, విద్యుత్, ఆర్టీసీ, రవాణా, ఎడ్యుకేషన్,

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల, జూన్ 19 (అక్షర కలం)



పట్టణంలోని పురాతన పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూలిపాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.

విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచి పై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం సక్రమంగా, సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. డైట్ మెను, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ, కిచెన్ షెడ్ విధానాలపై ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా పోషకాహారం సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేసి, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థికి సమానంగా, సమయానికి, సురక్షితమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె. రాము, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# విద్యారంగంలో మార్పులు కావాలి !

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం ఒక గొప్ప ముందడుగనే చెప్పాలి. అందరికీ విద్య అన్నది ప్రభుత్వ పరంగా చేపట్టడం ఆహ్వానించదగ్గ విషయం. విద్య,వైద్యం విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటే ఓ ఐదేళ్లలో గణనీయమైన మార్పులు తీసుకుని రావచ్చు. గ్రామస్థాయి వరకు ప్రాథమిక విద్య, ప్రాథమిక వైద్యం అందితే ప్రజలకు అంతకు మించి కావాల్సింది లేదు. కులాలు, మతాల వారీగా హాస్టళ్లు, స్కూళ్ల వల్ల సమాజంలో అసమానతలు పెరిగాయి. ఇదే విషయాన్ని పదేపదే ప్రస్తావిస్తున్న సిఎం రేవంత్ ఓ మంచి అడుగు వేశారనే చెప్పాలి. అయితే ఇదొక్కటే సరిపోదు. రేవంత్ రెడ్డి పదవీ కాలంలో రెండున్నరేళ్లు పూర్తయ్యాయి. ఇంకా రెండేళ్ల పదవీకాలం మాత్రమే ఉంది. కనీసం ఉన్న స్కూళ్లనయినా బాగుచేసి, హాస్టళ్లను స్కూళ్లకు అనుసంధానం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలి. కెసిఆర్ హయాంలో కెజి టూ పిజి అని ప్రగల్భాలు పలికారు. కానీ దానిని ఏనాడు పట్టాలకు ఎక్కించలేక పోయారు. ఆనాడే చేసివుంటే పదేళ్లలతో తెలంగాణ విద్యావ్యవస్థ రూపురేఖలు మారి ఉండేవి. ఇప్పటికైనా కామన్ విద్యావిధానం తీసుకుని రావాలి. అందరికీ ఒకేచోట విద్యను తీసుకుని వస్తే ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ కూడా తగ్గుంది. గ్రామాల్లో కూడా సామాన్య జనం నేటికీ అప్పులు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. దీనిని తక్షణం నిరోధించాలి. ఈ దోపిడీని అరికట్టాలి. స్కూళ్లను అభివృద్ధి చేయడం వల్ల సమాజాంలో కులాల మధ్య అంతరాన్ని తొలగించడంతో పాటు, కుటుంబాల ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దవచ్చు. ప్రైవేట్ దోపిడీని అరికట్టవచ్చు. అలాగే ఏకీకృత విద్యకు కృషి చేయాలి. విద్యా వివక్షను రూపుమాపాలంటే కామన్ స్కూల్ విధానం వెంటనే అమలు చేయాల్సి ఉంది. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కాన్సెప్ట్‌ను సిఎం తప్పనిసరిగా అమలు చేయగలిగితే అతిపెద్ద విజయం సాధించినట్లుగా చెప్పవచ్చు. అలా కాకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు ప్రవేశపెట్టినా లాభం ఉండదు. ఎంతగా డబ్బులు ఖర్చు చేసినా అత్యధిక విద్యార్థులున్న ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించకుండా, ప్రభుత్వ బడులను సంస్కరించకుండా ముందుకు సాగితే సత్ఫలితాలు సాధించలేం. ప్రభుత్వ బడికి గతంలో ఉన్న ఇమేజ్ తీసుకుని రావాలంటే ప్రైవేటుకు దీటుగా ఉన్నాయన్న భరోసా కల్పించాలి. అందుకు గట్టి కృషి చేయాలి. నాణ్యమైన ఉచిత విద్య ప్రభుత్వ బడిలో దొరుకుతుందనే గట్టి నమ్మకం మాత్రమే ప్రభుత్వ విద్యా సంస్థలలో నమోదు పెంచుతుంది. కాబట్టి పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గ్రామాల వారీగా ఏకీకృత కామన్ పాఠశాల వ్యవస్థకు రూపకల్పన చేయాలి. అంతేగాక ఇబ్బడి ముబ్బడిగా కనీస వసతులు లేకుండా నడుస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలను నిషేధించాలి. లేదా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఇలా చేయగలిగితే సిఎం రేవంత్ ర ఎడ్డి ఆశించిన ఫలితాలు వస్తాయి. అంతరాలు లేని శాస్త్రీయ విద్య అందరికీ అందుబాటులోకి వస్తుంది. కామన్ స్కూల్ విధానం మాత్రమే ప్రజలకు ఏకైక విద్యా ప్రత్యామ్నాయంగా గుర్తించి ముందుకు సాగేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం



దోహదపడుతుంది. గ్రామాల్లో నర్సరీ నుంచి ఇంటర్ వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ఒకే స్కూల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. తెలుగు మీడియం అయినా ఆంగ్లబోధనను కూడా తప్పనిసరి చేయాలి. స్పోకెన్ ఇంగ్లీష్‌తో దీన్ని అధిగమించవచ్చు. ఇప్పుడు విద్యారంగానికి ఖర్చు చేస్తున్న నిధులతోనే ఏకీకృత విద్యను అందుబాటులోకి తీసుకుని రావచ్చు. గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు అందరి పిల్లలు ఒకే పాఠశాలలో చదువుకునే ఏకీకృత విధానం అమలు కావాలి. అక్కడే విద్యార్థులు బ్రేక్ ఫాస్ట్ మొదలు, మధ్యాహ్న భోజనం అందించాలి. ఇంటి నుంచి పిల్లలు స్కూలుకు వచ్చేలా అవసరమైతే ట్రాన్స్‌పోర్టు కూడా ఏర్పాటు చేయాలి. ఇది కుల, మత వైషమ్యాలు లేని విద్యా వ్యవస్థకు పునాది వేయగలదు. ఒక మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లాంటి స్కూల్ ఉంటే ఆ చుట్టుపక్కల విద్యార్థులంతా స్కూల్ బస్సుల్లో వచ్చి పోయేలా సౌకర్యాలు కల్పించాలి. దీనివల్ల పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలోనే పెరగగలరు. హాస్టళ్లలో పడి బాల్యం కోల్పోకుండా చూడగలం. తల్లిదండ్రుల అజమాయిషీలో వారికి ఖర్చు లేకుండా అంతా ప్రభుత్వ కనుసన్నల్లో విద్యను నేర్చుకోగలరు. ఇలా కిలోమీటరు నుంచి ఐదు కిలోమీటలర్ పరిధి వరకు పిల్లలకు స్కూలును అందుబాటులోకి తీసుకుని రావడం ద్వారా సంక్షేమ హాస్టళ్ల బాధ తప్పుతుంది. ఇకపోతే ప్రత్యేక అవసరాలు గల మూగ, బధిర, అంధ బాలలకు మాత్రం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా మాత్రం హాస్టళ్లను కొనసాగించాలి. మానసిక ఎదుగుదల లేని పిల్లలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలుగా గుర్తించినా, వారిని తల్లిదండ్రుల ప్రత్యేక పర్యవేక్షణ కిందనే ఉంచి, పాఠశాలల వసతులను కల్పించాలి. అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లో సైతం ఏకీకృత పాఠశాల వ్యవస్థ ప్రభుత్వ రంగంలోనే విస్తృతంగా అభివృద్ధి చెందింది. మన దేశంలో నియంత్రణ, నియమాలు లేకుండా విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాల వ్యవస్థను అనుమతించడం వల్ల విద్యావ్యవస్థ వెర్రితలలు వేసింది. అవసరాలకు మించి ప్రైవేటు పాఠశాలల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ దెబ్బ తింటోంది. తెలంగాణలో ఇప్పటికే నాలుగు వేల పాఠశాలలు మూతపడ్డాయని అంటున్నారు. 19లక్షల విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతుంటే, 36లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. మనకు ఇంగ్లీష్ లేనిదే ముద్ద దిగదు. సామాన్యులు కూడా తమ పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడాలని అనుకుంటారు. అందుకు ప్రభుత్వ స్కూళ్లలో స్పోకెన్ ఇంగ్లీష్ తప్పనిసరి చేయాలి. ఎల్‌కెజి నుంచే అది మొదలు కావాలి. మీడియం తెలుగు అయినా స్పోకెన్ ఇంగ్లీష్ ఉంటే పిల్లలు కూడా పెద్దయ్యాక బెరకు లేకుండా దూసుకు పోగలరు. ఇవన్నీ గమనించి విద్యారంగాన్ని పటిష్టం చేసే చర్యలకు అడుగులు వేస్తే విద్యారంగంలో విప్లవం సాధించగలం.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు

## ముఖ్య అతిథి పాల్గొని రాహుల్ గాంధీకి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



**అక్షర కలం సిద్దిపేట, జూన్ 19:**

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ముఖ్య అతిథి గా పాల్గొని రాహుల్ గాంధీ కి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, సామాజిక న్యాయం సాధన కోసం నిరంతరం పోరాడుతున్న ధైర్యవంతమైన నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. పేదలు, రైతులు, నిరుద్యోగ యువత, బడుగు బలహీన వర్గాల సమస్యలను దేశవ్యాప్తంగా ప్రస్తావిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నారని కొనియాడారు. దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ ఆలోచనలకు, ప్రజాస్వామ్య బలోపేతానికి రాహుల్ గాంధీ నాయకత్వం ఎంతో అవసరమని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ పూజల గోపిక్రిష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలీముద్దీన్ అహ్మద్,దాస అంజన్న,మార్క సతీష్,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మిమైనారటీ సెల్ ఛైర్మన్ రాశాద్,వాహబ్ చిన్న కోడూరు నంగునూర్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్లు బుస రాజ శేఖర్,పవన్,టెంపుల్ ఛైర్మెన్ భాగన్న కరుణాకర్,కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్,ఏరాబోలు రాజిరెడ్డి,దేశెట్టి నరేష్ సర్పంచ్ లు నర్సింహా రెడ్డి,ఎర్ర మహేష్,అతిక్,రజని,సన,మల్లేష్,నంగునూర్ మార్కెట్ డైరెక్టర్లు జీవన్ నాయక్,ప్రభాకర్,అనుబంధ విభాగాల ప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు.

# హరీష్ రావు మీద పోటీ చేయడం అంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలు కట్టేసినట్టు బలైపోతావు

**అక్షర కలం సిద్దిపేట జూన్ 19:**

సిద్దిపేటలో హరీష్ రావును ఓడించడం ఎవరి వల్లా కాదని బీఆర్ఎస్ నేతల వ్యాఖ్య సిద్దిపేట ప్రజల ఆరాధ్య నాయకుడు, ఆపద్బాంధవుడు అయిన హరీష్ రావుని ఓడించడం ఎవరి వల్లా సాధ్యం కాదని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చిన్న కోడూరు మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులతో



కలిసిఆయనమాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిపై ఉన్న అనిశ్చితి, భయాందోళనల కారణంగానే సిద్దిపేటలో హరీష్ రావు ఓటమిపై వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. హరీష్ రావు పై ప్రజలకు ఉన్న అభిమానానికి కొలమానం లేదని, ఆయన ఓటమి గురించి మాట్లాడటం వాస్తవాలకు దూరమని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించిన కాముని శ్రీనివాస్, రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేక ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసిన విషయాన్ని రైతులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా రైతులను ఆదుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. అలాగే,రైతులకు పెండింగ్‌లో ఉన్న రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి. ప్రస్తుత విడత రైతుబంధు సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలి.రైతు బీమా పథకాన్ని సమర్థంగా అమలు చేయాలి. రాబోయే వానాకాలం పంటల కొనుగోలుపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి. యూరియాను యాప్‌ల ద్వారా కాకుండా నేరుగా ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచాలి. అని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని, బీఆర్ఎస్ పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కీసరి పాపయ్య, కాముని ఉమేష్ చంద్ర, రేగుల దేవయ్య, నముండ్ల హరీష్, మన్నె ఆనంద్, పిట్ల ప్రేమ్, రాజశేఖర్ రెడ్డి, భాను, ఏదుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో అజ్ఞాత వీరులకు సన్మానం

## ఆనందోత్సాహాల మధ్య ఉత్సాహంగా ముగిసిన ముదిత 4.0 వేడుక

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

సురక్షితమైన, ఆహ్వానించదగిన, సుసంపన్నమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించడంలో అంకితభావంతో కీలక పాత్ర పోషించే ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్, సహాయక సేవల బృందాలను గౌరవిస్తూ, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన వార్షిక ఉద్యోగుల గుర్తింపు, అభినందన కార్యక్రమం ముదిత 4.0ను శుక్రవారం ఘనంగా నిర్వహించింది. ఇతరుల సంతోషం, విజయాలను చూసి ఆనందించడం అని అర్థం వచ్చే సంస్కృత పదం 'ముదిత' నుంచి ఉద్భవించిన ఈ కార్యక్రమం కృతజ్ఞత, సేవ, జట్టు కృషి, సామూహిక విజయం వంటి విలువలను ప్రతిబింబిస్తుంది. విశ్వవిద్యాలయ కమ్యూనిటీకి మద్దతుగా తెర వెనుక అవిశ్రాంతంగా పనిచేసే ఉద్యోగుల అమూల్యమైన సహకారాన్ని గుర్తించే ఒక ఆదరణీయమైన సంప్రదాయంగా ముదిత గత మూడేళ్లగా రూపుదిద్దుకుంది. ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారిశుధ్య, వంటలు, నిర్వహణ, సాంకేతిక విభాగం, తోటపని, పరిసరాలను ఆహ్లాదంగా తీర్చిదిద్దేవారు, హాస్టల్ సిబ్బంది,



రవాణా, ప్రాజెక్టులు, ఐటీ, ధ్వని-దృశ్యం (ఆడియో-విజువల్) విభాగం, మానవ వనరులు, ఆర్థిక, పరిపాలనా విభాగాలతో పాటు ఇతర సహాయక విభాగాల సిబ్బంది ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రేష్ఠత, నూతన ఆవిష్కరణలు, జట్టు కృషి, అంకితభావం, సుదీర్ఘ సేవానుభవాలను వేడుకగా జరుపుకున్నారు. తమ బాధ్యతలను శ్రద్ధగా నిర్వర్తించే వ్యక్తులు, బృందాలను గుర్తించే ఈ కార్యక్రమంలో, బాగా పనిచేసిన వారిని గుర్తించి అవార్డులతో సత్కరించడంతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది, సందర్శకులకు సేవ చేయడంలో తమ బృందాలు అచంచలమైన నిబద్ధత ద్వారా ప్రతిరోజూ ఒక అద్భుతాన్ని సృష్టిస్తాయన్నారు. యాజమాన్య స్ఫూర్తి, అభిరుచి, కరుణతో వారు అందరికీ నమ్మకమైన సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఒక గొప్ప సంస్థ యొక్క విజయం కేవలం విద్యా నైపుణ్యం పైనే కాకుండా, దాని లక్ష్యానికి మద్దతుగా నిస్వార్థంగా పనిచేసే వారి అంకితభావంపై కూడా ఆధారపడి ఉంటుందని విశ్వవిద్యాలయ నాయకత్వం అభిప్రాయపడింది. వర్సిటీ మంచి పనితీరు, అభివృద్ధికి కీలకమైన, పైకి పెద్దగా కనిపించని వ్యక్తుల కృషికి ముదిత ఒక నివాళ అని వారు ఉద్ఘాటించారు. ముదిత 4.0 అభినందన, సమ్మిళితత్వం, గౌరవం, విశిష్ట సేవా సంస్కృతిని పెంపొందించడానికి గీతం నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఒక విశ్వవిద్యాలయం యొక్క నిజమైన బలం, ఆ ప్రాంగణాన్ని అభ్యసన, ఐక్యత, అభివృద్ధి, శ్రద్ధకు నెలవైన ప్రదేశంగా తీర్చిదిద్దడానికి దోహదపడే ప్రతి ఒక్కరి సమష్టి కృషిలోనే ఇమిడి ఉందనే శక్తివంతమైన సందేశంతో ఈ వేడుక ముగిసింది.

# కలెక్టరేట్ వద్ద ఏసీబీ వ్యూహం

## రూ.15 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన అధికారి

## ఆర్డీఓ ఆఫీస్ లాక్..

## రికార్డుల జల్లెడ

## నాంపల్లి కోర్టుకు నిందితుడు

## వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర

## లంచం అడిగితే వదలకండి

## ప్రజలకు డీఎస్పీ పిలుపు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) మరోసారి వణుకు పుట్టించింది. భూ సర్వే నివేదిక కోసం లంచం డిమాండ్ చేసిన ఒక ఉన్నతాధికారిని ఏసీబీ అధికారులు అత్యంత చాకచక్యంగా వలపన్ని పట్టుకున్నారు. నల్లగొండ ఆర్‌డీఓ కార్యాలయంలోని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జి. పవన్ కుమార్ రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర మీడియా సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం.. బాధితుడికి సంబంధించిన భూ సర్వే రిపోర్టు జారీ చేయడం కోసం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్ రూ. 35,000 లంచం డిమాండ్ చేశాడు. లంచం ఇస్తేనే ఫైలు ముందుకు కదులుతుందని ఒత్తిడి చేయడంతో, బాధితుడు గతంలోనే రూ. 20,000 అడ్వాన్స్‌గా సమర్పించుకున్నాడు.
?మిగిలిన రూ. 15,000 ఇస్తేనే పని పూర్తి చేస్తానని పవన్ కుమార్ పట్టుబట్టడంతో, బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

**-కలెక్టరేట్ సమీపంలో హైడ్రామా..**


బాధితుడి ఫిర్యాదుతో పక్కా స్కెచ్ వేసిన ఏసీబీ అధికారులు శుక్రవారం నల్లగొండ కలెక్టరేట్ సమీపంలో నిఘా పెట్టారు. ప్లాన్ ప్రకారం బాధితుడి నుంచి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్ రూ. 15,000 లంచం తీసుకుంటుండగా అధికారులు మెరుపుదాడి చేసి, అతడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం డబ్బును స్వాధీనం చేసుకున్నారు.

**సుదీర్ఘంగా సోదాలు...**

ఈ దాడి అనంతరం నల్లగొండ ఆర్‌డీఓ కార్యాలయాన్ని ఏసీబీ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకుని, తలుపులు మూసివేసి సుదీర్ఘంగా సోదాలు నిర్వహించారు. విధుల్లో ఉంటూ అక్రమంగా లంచం తీసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించిన అధికారులు.. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడిని హైదరాబాద్‌లోని నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ జగదీష్ చంద్ర తెలిపారు. ఈ కేసుపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.


**లంచం అడిగితే వదలకండి.. 1064 కి కాల్ చేయండి..**

ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా అధికారులు లేదా సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే భయపడకుండా ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు. అవినీతి రహిత సమాజం కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట





## అల్జీరియాపై మెస్సి హ్యాట్రిక్ గోల్స్

ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సి తన సుదీర్ఘ కెరీర్‌లో మరో అద్భుతమైన చాప్టర్ యాడ్ చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను లీడ్ చేస్తూ అల్జీరియాపై 3-0 తేడాతో ఘనవిజయం సాధించడంలో మెస్సి కీ రోల్ ప్లే చేశాడు. 38 ఏళ్ల వయసులో మెస్సి వరల్డ్ కప్ హిస్టరీలోనే ఫస్ట్ ఎవర్ హ్యాట్రిక్ గోల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో ఫస్ట్ హాఫ్ లో ఒక గోల్ కొట్టిన మెస్సి, సెకండ్ హాఫ్ స్టార్ట్ అయిన కొద్దిసేపటికే సింపుల్ టాప్-ఇన్ తో రెండో గోల్ చేశాడు. ఆ తర్వాత 76వ నిమిషంలో తన ట్రేడ్‌మార్క్ స్టైల్లో మూడో గోల్ పూర్తి చేసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. దీంతో ఆరోహెడ్ స్టేడియంలో ఉన్న వేలాది మంది అర్జెంటీనా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. మెస్సి కెరీర్‌లో ఇది 61వ హ్యాట్రిక్ కాగా అర్జెంటీనా తరఫున 11వ హ్యాట్రిక్ కావడం విశేషం.

## థర్డ్ అంపైర్ వివాదస్పద నిర్ణయం

ఇండియా ఏ, అఫ్గానిస్తాన్ ఏ జట్ల మధ్య జరిగిన ఐదో ట్రై-సిరీస్ వన్డే మ్యాచ్ ఒక బిగ్ కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. టీమిండియా యంగ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అవుట్ విషయంలో థర్డ్ అంపైర్ ఇచ్చిన ఒక డెసిషన్ గ్రౌండ్‌లోనే కాకుండా సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపింది. అఫ్గాన్ ప్లేయర్ పట్టిన క్యాచ్ క్లియర్‌గా ఉన్నట్లు రిప్లేస్ లో కనిపించినా, థర్డ్ అంపైర్ మాత్రం బ్యాటర్‌కు ఫేవర్ గా నిర్ణయం తీసుకున్నాడు. బాల్ గ్రౌండ్‌కు తగిలిందనే సాకుతో నాటౌట్ అని ప్రకటించడంతో అఫ్గాన్ టీమ్ షాక్‌కు గురైంది. ఈ ఇన్సిడెంట్ జరిగినప్పుడు వైభవ్ సూర్యవంశీ ఇంకా పరుగుల ఖాతా కూడా తెరవలేదు. అఫ్గాన్ ఫీల్డర్ క్యాచ్ అందుకోవడంతో తను అవుట్ అయ్యానని ఫిక్స్ అయిన వైభవ్, అప్పటికే పిచ్ వదిలి బౌండరీ లైన్ వరకు వెళ్లాడు. కానీ జెయింట్ స్క్రీన్ పై థర్డ్ అంపైర్ గ్రీన్ లైట్ (నాటౌట్) ఫ్లాష్ చేయడంతో మళ్లీ క్రీజులోకి వెనక్కి వచ్చాడు. బాల్ కొంత భాగం నేలకు తగిలిందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని అంపైర్ చెప్పాడు. ఈ విచిత్రమైన డెసిషన్ చూసి మైండ్ బ్లాక్ అయిన అఫ్గానిస్తాన్ ఏ ప్లేయర్స్ ఆన్-ఫీల్డ్ అంపైర్ల దగ్గరకు వెళ్లి గట్టిగా ఆర్గ్యూ చేశారు. థర్డ్ అంపైర్ అసెస్‌మెంట్ అస్సలు ఫెయిర్‌గా లేదంటూ నెటిజన్లు సైతం సోషల్ మీడియాలో అంపైరింగ్ ప్రమాణాలపై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఐపీఎల్ 2026 లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 776 రన్స్ చేసి ఆరెంజ్ క్యాప్ గెలిచిన ఈ 15 ఏళ్ల వండర్ కిడ్, లంక టూర్‌లో మాత్రం దారుణంగా తడబడుతున్నాడు. అఫ్గాన్‌తో మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ పుణ్యమా అని ఒక లైఫ్ లైన్ దక్కినా దాన్ని వైభవ్ సరిగ్గా యూజ్ చేసుకోలేకపోయాడు. టోటల్ గా రెండు సార్లు బతికిపోయిన ఈ యంగ్ బ్యాటర్, కేవలం 38 రన్స్ మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. ఫరీదూన్ దావూద్‌జాయ్ వేసిన బాల్‌ను మిస్‌హిట్ చేసి కవర్ పాయింట్ లో ఉన్న ఖాలిద్ తనివాల్‌కు సింపుల్ క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. ఐపీఎల్ లో వరల్డ్ బెస్ట్ బౌలర్లను ఊచకోత కోయడంతో వైభవ్ పై ఫ్యాన్స్ పెట్టుకున్న ఎక్స్‌పెక్టేషన్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉన్నాయి. కానీ టి20 నుంచి వన్డే ఫార్మాట్ కు మారే క్రమంలో తను తీవ్ర ఒత్తిడిని ఫేస్ చేస్తున్నాడు. పైగా శ్రీలంక ఏ టీమ్‌తో జరిగిన లాస్ట్ మ్యాచ్ లో కాంట్రవర్షియల్ సూపర్ ఓవర్ ముగిసిన తర్వాత లంక ప్లేయర్ తో వైభవ్ ఫిజికల్ అల్టికేషన్ (భౌతిక గొడవ) కు దిగాడు. ఆ మ్యాచ్ లో ఇండియా ఏ టీమ్ ఓడిపోగా, వైభవ్ ప్రవర్తనపై విమర్శలు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అఫ్గాన్ మ్యాచ్ లో అంపైర్ నిర్ణయంతో వైభవ్ వార్తల్లో నిలిచాడు. ఈ సిరీస్ లో వైభవ్ తన టాలెంట్ కు తగ్గట్లు ఆడలేకపోవడం టీమ్ మేనేజ్‌మెంట్‌ను కూడా టెన్షన్ పెడుతోంది.





## అఫ్గాన్-ఏపై భారత్-ఏ ఘన విజయం

ముక్కోణపు వన్డే సిరీస్‌లో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్-ఏ అదరగొట్టింది. అఫ్గానిస్థాన్-ఏతో బుధవారం జరిగిన మ్యాచ్ సమష్టిగా రాణించిన భారత్-ఏ 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. స్పిన్ ఆల్‌రౌండర్ నిషాంత్ సింధు(4/31) నాలుగు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ భారీ విజయంతో ఈ ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 319 పరుగుల భారీ స్కోర్ చేసింది. ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 58), తిలక్ వర్మ(75 బంతుల్లో 5 ఫోర్లతో 59), కుమార్ కుశాగ్ర(67 బంతుల్లో 5 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), రుతురాజ్ గైక్వాడ్(31 బంతుల్లో 4 ఫోర్లతో 30), విప్రజ్ నిగమ్(20 బంతుల్లో 4 ఫోర్లతో 30) పర్వాలేదనిపించారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA



## ఆల్ఫా ట్రైలర్ విడుదల

యష్ రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్ఠాత్మక స్పై యూనివర్స్ నుంచి వస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'ఆల్ఫా' అధికారిక ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఆలియా భట్, శర్వరీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌కు శివ్ రావైల్ దర్శకత్వం వహించారు. బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ఆల్ఫా' చిత్రం వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో వస్తున్న మొట్టమొదటి మహిళా ప్రధాన స్పై యాక్షన్ థ్రిల్లర్ కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ట్రైలర్‌లో భారతదేశపు తదుపరి తరం సైనికులను తయారు చేసే రహస్య ప్రోగ్రామ్ 'ఆల్ఫా' చుట్టూ కథ తిరుగుతున్నట్లు చూపించారు. 'గొరైలా కాదు? తోడేలులా జీవించాలి' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ఇక ట్రైలర్‌లో ఆలియా భట్ మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించారు. శర్వరీతో కలిసి భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, గూఢచర్యం, హెవీ కాంబాట్ ట్రైనింగ్ సన్నివేశాలు హైలైట్‌గా నిలిచాయి. 'ది రైల్వే మెన్' ఫేమ్ శివ్ రావైల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మాణంలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 2026 జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.


## పెద్ది నుంచి చికిరి చికిరి ఫుల్ సాంగ్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటించిన సూపర్ హిట్ చిత్రం 'పెద్ది' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'చికిరి చికిరి' అనే పాటకి సంబంధించిన ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్, మాస్ కొరియోగ్రఫీ హైలైట్‌గా నిలిచాయి. చరణ్ రగ్డ్ లుక్‌లో, ఊర మాస్ స్టెప్పులతో ఇరగదీయగా, జాన్వీ కపూర్ ట్రెడిషనల్ అవుట్‌ఫిట్‌లో కుర్రకారు మతులు పోగొడుతోంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించాడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి.

## మా ఇంటి బంగారంలో సమంత పవర్‌ఫుల్ రోల్

టాలీవుడ్ నటి సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ యాక్షన్ డ్రామా, రిలీజ్‌కు ముందే పెట్టిన పెట్టుబడిని పూర్తిగా రికవరీ చేసుకొని లాభాల బాట పట్టింది. ఈ విషయాన్ని 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై చిత్ర నిర్మాత హిమాంక్ దువ్వూరు అధికారికంగా ప్రకటించారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమాను రూ. 25 కోట్ల నుంచి రూ. 30 కోట్ల మధ్య బడ్జెట్‌తో నిర్మించారు. అయితే థియేట్రికల్, నాన్-థియేట్రికల్ (ఓటీటీ, శాటిలైట్) హక్కులకు మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడటంతో, అన్ని డీల్స్ రిలీజ్ వారంలోనే విజయవంతంగా క్లోజ్ అయినట్లు తెలుస్తుంది. ఫలితంగా సినిమా విడుదలకు ముందే సేఫ్ జోన్‌లోకి వచ్చేసింది. ప్రస్తుత మార్కెట్‌లో ఒక మహిళా ప్రధాన తెలుగు చిత్రానికి ఇంతటి క్రేజ్ రావడం బలమైన కమర్షియల్ సిగ్నల్ అని చిత్ర బృందం పేర్కొంది. ఈ సందర్భంగా నిర్మాత హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ సినిమా స్క్రీన్‌పైకి రాకముందే పూర్తి పెట్టుబడిని రికవర్ చేయడం 'మా ఇంటి బంగారం'పై మార్కెట్‌కు ఉన్న నమ్మకానికి నిదర్శనం.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత --- ఎమ్మెల్యే వేముల వీరేశం

## ---చిట్యాలలో 20 లక్షల వ్యయంతో అస్పిరేషనల్ టాయిలెట్' నిర్మాణానికి శ్రీకారం



**అక్షరకలం చిట్యాల**

పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణంలో పారిశుధ్య మౌలిక వసతుల మెరుగుదలకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. కేరళలో నిర్వహించిన వనమహోత్సవంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో పచ్చదనం పెంపునకు శ్రీకారం చుట్టిన ఆయన, అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ?మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే వేముల వీరేశం స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గుర్తుచేశారు. నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే పచ్చదనం పెంపు అత్యంత అవసరం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరిత కార్యక్రమాలను ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. ఆధునిక వసతులు పట్టణ ప్రజలకు, ప్రయాణికులకు మెరుగైన పారిశుధ్య వసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.20 లక్షల వ్యయంతో అస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి, పారిశుద్ధ్యం, పచ్చదనం పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన కొనియాడారు. ?చిట్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ పై వస్తున్న వార్తలను ప్రభుత్వం వెంటనే ఖండించాలి

--- ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్



**అక్షరకలం నల్గొండ**

చెక్‌పవర్ రద్దు పై వస్తున్న వార్తలను ప్రభుత్వం ఖండించాలని రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ కోరారు. శుక్రవారం నల్లగొండలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జోగు నగేష్ ఆధ్వర్యంలో ఈనెల 25న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే హలో ఉప సర్పంచ్.. చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్ ఆయన ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు పై వస్తున్న వార్తలను ఖండించాలి అలాగే వార్డ్ మెంబర్లకు నెలకు 3000 లు ఉప సర్పంచ్ లకు 5000 లు గౌరవ వేతనం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం ప్రకటించని ఎడల జూన్ 25 న ఇందిరా పార్క్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇందిరాపార్క్ వద్ద ఈనెల 25న నిర్వహించే భారీ ధర్నాకు ఉప సర్పంచులు అంత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, మట్టా శ్రీనివాస్, కట్టంగూరు మండల అధ్యక్షుడు గోపగాని లింగమ్మ జానయ్య, అయితగోని వెంకటేశం, సతీష్, నవ్య అనిల్ కుమార్ గౌడ్, కడారి కొండల్, తదితరులున్నారు.

# పార్టీకి కార్యకర్తలే కొండంత అండ

## -- మాజీ ఐపీఎస్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్

**అక్షరకలం నకిరేకల్**

నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంలోని సువర్ణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గంలోని వివిధ బూత్‌ల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం, అలాగే ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బూత్ స్థాయి పార్టీ శ్రేణులకు సమగ్ర అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వ నమోదు లక్ష్యాలను వివరించారు. బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్త గులాబీ జెండా బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీకి కార్యకర్తలే కొండంత అండ అని, బూత్ స్థాయి నుంచే పార్టీని పటిష్టం చేయడం ద్వారా రాబోయే సవాళ్లను ఎదుర్కోవచ్చు. పిలుపునిచ్చారు. ?ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ?మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ?పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్, నకిరేకల్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్‌చార్జి గుజ్జ దీపికా - యోగేంద్ర, ?మాజీ గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత- ఎమ్మెల్యే బాలు నాయక్

**అక్షరకలం దేవరకొండ**

పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా డిండి మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెట్లు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. హరిత తెలంగాణ లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించాలని, గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో మొక్కల పెంపకాన్ని ఒక ఉద్యమంలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిండి సర్కిల్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో పోలీస్ శాఖ కూడా ఎల్లప్పుడూ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు



సమాజంలో మంచి అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ఈ వన మహోత్సవంలో పోలీస్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ అస్సాం వాసి మృతి



**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా ?చిట్యాల మండల పరిధిలోని పిట్టంపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అస్సాం రాష్ట్రానికి చెందిన చెరబహదూర్ (47) అనే వ్యక్తి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ప్రకారం అస్సాం రాష్ట్రం నాగోల్ జిల్లాకు చెందిన చెరబహదూర్ పిట్టంపల్లిలోని శ్రీ పైప్స్ అండ్ ఇన్‌ఫ్రా కంపెనీలో కూలీగా పని చేస్తూ అక్కడే నివసిస్తున్నాడు. ఈ నెల 14న సాయంత్రం వెలిమినేడుకు కూరగాయల కోసం వెళ్లిన ఆయన, తిరిగి రాత్రి 10:30 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై వస్తుండగా సెవెంటీ కం కంపెనీ వద్ద బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు.;?ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చెరబహదూర్‌ను చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం (తేదీ 18.06.2026) సాయంత్రం ఆయన మృతి చెందాడు. మృతుడి తమ్ముడు అంబహదూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల ఎస్ఐ రవికుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి పి. పురుషోత్తమ రావు

**అక్షరకలం నల్గొండ**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 20 (శనివారం) నాడు నల్గొండ జిల్లాలో ఉదయం 10:30 గంటలకు నల్గొండ లోని న్యాయ సేవ సదన్, జిల్లా కోర్ట్ భవన సముదాయం నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి పి. పురుషోత్తమ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల రాజీపడదగిన కేసులు అలాగే ప్రీ-లిటిగేషన్ కేసులను పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ తెలిపారు.

# గున్ముక్ల మాల గుట్టకు కుంభం శివన్న హామీ ;

## - మైనింగ్ టెండర్ను రద్దు చేయాలని వినతి ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,19)**

ధన్వాడ మండలంలోని గున్ముక్ల మాల గుట్టపై మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయనే సమాచారం నేపథ్యంలో, పరిసర గ్రామాల అఖిలపక్ష నాయకులు నేడు కుంభం శివకుమార్ రెడ్డి (కుంభం శివన్న) ని కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మైనింగ్ వల్ల గ్రామాలపై, పర్యావరణంపై మరియు ప్రజల జీవనాధారాలపై పడే ప్రభావాలను వివరించారు. వారి ఆందోళనలను శ్రద్ధగా విన్న కుంభం శివన్న మాట్లాడుతూ, మైనింగ్‌కు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి స్వయంగా గ్రామానికి వచ్చి ప్రజలతో సమావేశమై చర్చిస్తానని తెలిపారు.

మైనింగ్ కారణంగా ప్రజలకు లేదా పర్యావరణానికి నష్టం జరుగుతుందని నిర్ధారణ అయితే,



"గుట్ట నుండి ఒక్క చెంచా మట్టిని కూడా తీయనివ్వను" అని స్పష్టం చేశారు.

ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, వారి ప్రయోజనాలకు భంగం కలగకుండా కాపాడటం తన బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి తరపున తాను అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు.

# కందుల దివ్యకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



**అక్షరకలం, చండూరు**

పదవ తరగతి ఫలితాల్లో 579 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చండూరు గాంధీజీ పాఠశాల విద్యార్థిని కందుల దివ్యను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభినందించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. నల్లగొండ జిల్లా కనగల్లు మండలం యడవల్లి గ్రామానికి చెందిన ఒక పేద కుటుంబంలో జన్మించిన దివ్య, నిత్యం ప్రయాణ ఇబ్బందులను అధిగమించడానికి చండూరులోని షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ బాలికల వసతి గృహం (హాస్టల్) లో ఉంటూ చదువు సాగించింది. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో వసతి గృహంలో ఉంటూనే నల్లగొండ జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించినందుకు గాను, శుక్రవారం హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆమె ఈ గౌరవాన్ని అందుకుంది. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, హాస్టల్ వార్డెన్ రమ్యశ్రీలు దివ్య ఘనతను కొనియాడగా, ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు స్నేహితులు దివ్యకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# శబ్ద కాలుష్యం సృష్టించే బుల్లెట్ సైలెన్సర్లను రోడ్డు రోలర్ కింద వేసి ధ్వంసం: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్


**అక్షరకలం ఖమ్మం ప్రతినిధి:**



నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసి విపరీతమైన శబ్ద కాలుష్యం సృష్టించే బుల్లెట్ సైలెన్సర్లను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో రోడ్డుపై పరిచి రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. బైక్‌ల విషయంలో స్టైల్ కోసం కొంత మంది యువకులు,ఆకతాయిలు తమ బైకులకు శబ్దం ఎక్కువగా వచ్చే సైలెన్సర్లను అమర్చుకుంటూ... ఆ సైలెన్సర్ల అర్థాన్నే మార్చేస్తున్నారని అన్నారు. ఇంకొంత మందైతే.. ఆ సైటెన్సర్లకు రంధ్రాలు చేసి మరీ సౌండ్ వచ్చేలా చేస్తున్నారని, అది ఢాం.. ఢాం.. అంటూ పెద్దగా సౌండ్ చేసుకుంటూ పోతే వారికి అదో రకమైన పైశాచిక ఆనందం మన్నారు. సైలెంట్‌గా పోయేవాళ్లు.. ఆ సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాలు విని భయపడుతున్నారని అన్నారు. వయసు పైబడిన వారు, గుండె జబ్బులు ఉన్నవారికైతే గుండె ఆగినంత పనౌతుందని అనేక ఫిర్యాదు వచ్చాయని, ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నగరంలో సైలెన్సర్లపై కొరడా ఝులిపించామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బైక్‌లకు పెద్దగా శబ్దం వచ్చేలా అమర్చిన సైలెన్సర్లను గుర్తించామన్నారు. అధికంగా శబ్దం చేస్తున్న 1650 బైకులను గుర్తించి వాటి సైలెన్సర్లను తీయించి, రోడ్డుపై ఇలా పేర్పించి.. రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయించామన్నారు. యువత ఎక్కువగా తమ బుల్లెట్ వాహనాలకు అధిక మోతాదులో శబ్దం వచ్చే సైలెన్సర్లను వాడుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇకపై వాహనాలకు అధిక శబ్దం చేసే హారన్లపైనా దృష్టి సారిస్తామని ఆయన చెప్పరు.

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 19:**



ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శు క్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు, మూత్రశాల నిర్మాణ పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంగిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చేపట్టిన మూత్రశాల నిర్మాణాన్ని కొందరు కూల్చి వేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, మెనూ పరిశీలించి మూత్రశాలల పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మున్సిపల్ 'నక్ష' సర్వే 50 శాతం పూర్తి

## కలెక్టర్ చంద్రశేఖర్

## సిసిఎల్ఏ లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో పురోగతిని వివరించిన కలెక్టర్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లాలో పైలెట్ పద్ధతిన చేపట్టిన మిర్యాలగూడ మున్సిపల్ నక్ష సర్వే 50 శాతం పూర్తి అయిందని, డేటా ఎంట్రీ 10శాతం పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర సీసీఎల్ఏ లోకేష్ కుమార్ కు తెలిపారు. 32 వార్డులో 1552 ప్రాపర్టీస్ వివరాలు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. శుక్రవారం రాష్ట్ర సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్లతో నక్ష సర్వే తదితర అంశాలపై






వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాప్ లో సాంకేతిక సమస్యలు తలెత్తినందున సర్వే ఆలస్యం అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ డ్ సర్వేయర్లు సర్వేకు సంబంధించి సమ్మతి ఇచ్చినందున ఈనెల 20 లోగా వారినుండి సమ్మతి తీసుకొని గజిట్ నోటిఫికేషన్ ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడుతూ నక్ష సర్వే కి సంబంధించి సర్వే వేగవంతం చేయాలని, సర్వే కు సంబంధించిన సామాగ్రినంతటిని సి ఎస్ ఆర్ కింద సమకూర్చుకోవాలని తెలిపారు. సాదా బైనామ కు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నెలాఖరు లోపు పరిష్కరించాలని, అలాగే రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను సైతం పరిష్కరించాలన్నారు. భూభారతి కింద 85వేల వరకు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించడం పై జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని చెప్పారు. నల్గొండ జిల్లా పెద్ద జిల్లా అయినందున నక్ష,సర్వే,సాదబైనామ,రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి దేవరాజ్, ఉన్నారు.

# కొత్త అడ్మిట్ కార్డ్ తప్పనిసరి

## నల్గొండ జిల్లాలో 7 కేంద్రాల్లో 'నీట్' పునఃపరీక్ష

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## అభ్యర్థులకు ఉచిత బస్సు ప్రయాణం

## కేంద్రాల వద్ద సీఆర్పీఎఫ్ బలగాలు, జామర్లు

## పరీక్ష రోజున జిల్లా కేంద్రంలో జిరాక్స్ సెంటర్లు బంద్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ఈనెల 21న నిర్వహించనున్న నీట్ యూజీ – 2026 రీ ఎగ్జామినేషన్ ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "నీట్ – 2026 "రీ ఎగ్జామినేషన్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశాల మేరకు నీట్ ( యుజి)– 2026 రీ ఎగ్జామినేషన్ ను ఈనెల 21 న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఆయన అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. గతంలో నిర్వహించిన నీట్ తో పోలిస్తే ఈ విడత నిర్వహించనున్న నీట్ పరీక్షలో వచ్చిన మార్పులు తెలియజేస్తూ అభ్యర్థులకు ఈ విడత 15 నిమిషాలు అదనపు సమయం ఇచ్చారని, అలాగే దివ్యాంగులకు 65 నిమిషాలు అదనపు టైము ఇవ్వబడుతుందని (అనగా 6.20 వరకు) తెలిపారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా అన్ని సెంటర్లకు సిఆర్పిఎఫ్ బలగాలను కేటాయించారు. నల్గొండకు 15 మందిని కేటాయించగా, మొత్తం 7 కేంద్రాలు ఉండగా, కేంద్రానికి ఇద్దరు చొప్పున నియమించడం జరిగింది. నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.





**అడ్మిట్ కార్డ్ తప్పనిసరి...**

అభ్యర్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రానికి వెళ్లి వారి హాల్ టికెట్ నెంబర్ అన్ని వివరాలు చూసుకోవాలి. తిరిగి నిర్వహిస్తున్న నీట్ పరీక్ష కొత్త అడ్మిట్ కార్డు ను డౌన్లోడ్ చేసుకోవాలి. అడ్మిట్ కార్డు తో పాటు, పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుంది. పాత అడ్మిట్ కార్డు చెల్లదు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తడిచిపోకుండా పారదర్శకంగా కనిపించే కవర్లో పెట్టుకుని రావాలి.

**అధికారులకు సూచనలు...**

పరీక్ష నిర్వహించే 21వ తేదీ జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలి. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలి. అలాగే ప్రతి కేంద్రం వద్ద తనిఖీ జాగ్రత్తగా నిర్వహించాలి. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సీసీ కెమెరాలు, జామర్లు అన్ని ఏర్పాట్లను ముందే చేయాలి. నల్గొండ జిల్లాలో 7 కేంద్రాలలో పరీక్ష నిర్వహించడం జరుగుతున్నది. 4 రూట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిరూట్ కు సెక్టోరియల్ మెజిస్ట్రేట్ కూడా ఉంటారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్ష నిర్వహణలో ఉన్న సీరియస్ ను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ప్రతి కేంద్రం పైన ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఇదివరకే నీట్ కు సంబంధించిన మెటీరియల్ అంతటిని ఆయా కేంద్రాలకు చేరుకునే విధంగా జిల్లాకు రావడం జరిగింది. సంబంధిత తహసిల్దారులు ముఖ్యంగా నల్గొండ, నార్కెట్ పల్లి తహసిల్దార్లు ఆయా కేంద్రాలకు కేటాయించిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు ముందుగానే కేంద్రాలను సందర్శించి పరీక్ష రోజున పరీక్ష కేంద్రం లో బయట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరీక్ష రోజున నల్గొండ జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలి. ఆర్టీసీ ద్వారా పరీక్ష కేంద్రాలకు బస్సులు ఏర్పాటు చేయాలి. ఈ విషయాన్ని ముందుగానే అభ్యర్థులందరికీ తెలిసేలా చేయాలి. ముఖ్యంగా ఈ విడత నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి చార్జీలు లేకుండా ప్రభుత్వం బస్సు సౌకర్యాన్ని కల్పించనుంది. అయితే అభ్యర్థితో పాటు, వచ్చే తల్లిదండ్రులు, లేదా సంరక్షకులు చార్జీలు యధావిధిగా చెల్లించవలసి ఉంటుంది. ఆర్టీసీ ద్వారా బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ ఆర్టీవో ఆయా పరీక్ష కేంద్రాలకు వెళ్లేలా ఆటోలు కూడా ఏర్పాటు చేయాలి. డిపో మేనేజర్లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. అభ్యర్థితో పాటు, పరీక్ష కేంద్రంలోకి ఎవరిని అనుమతించకూడదు. తల్లిదండ్రులకు కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదు. మధ్యాహ్నం 1:30 తర్వాత ఎట్టి పరిస్థితులలో పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించడం జరగదు. పరీక్ష కేంద్రం వెలుపల అభ్యర్థులు పాటించవలసిన సూచనలపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి. పరీక్ష కేంద్రాలలో తాగునీరు ,టాయిలెట్స్ ప్రతికేంద్రంలో ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేయాలి. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటన జరిగితే తక్షణమే తెలియజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాగా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ దశరథ్, జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుసింధర్ రావు, నీట్ ఎగ్జామినేషన్ కన్వీనర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డిఎస్పి శివరామిరెడ్డి, సంబంధిత అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**అక్షరకలం బీబీనగర్**



బీబీనగర్ టౌన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీబీనగర్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉప్పలంచి శ్రీకాంత్, నాయకులు పంజాల సదానంద గౌడ, వి. మహేశ్, నితిన్ తదితరులు పాల్గొని పట్టణంలో మొక్కలు నాటారు.

# ముందస్తు పరీక్షలతోనే 'సికిల్ సెల్'కు చెక్

## గిరిజన పల్లెల్లో అవగాహన పెంచాలి

## డీఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్

## నల్లగొండలో ప్రపంచ సికిల్ సెల్ నివారణ దినోత్సవ భారీ ర్యాలీ

## 12 వారాల లోపు గర్భిణీలకు స్క్రీనింగ్ తప్పనిసరి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

సికిల్ సెల్ అనీమియా.. ఇది వంశపారపర్యంగా వచ్చే ఒక మహమ్మారి. గర్భిణీలలో దీనిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే.. తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు ఈ వ్యాధి సంక్రమించకుండా అడ్డుకోవచ్చు" అని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాహుల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ సికిల్ సెల్ అనీమియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందితో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ రాహుల్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సిబ్బందికి ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.





**గిరిజన పల్లెల్లో అవగాహన లేమి.. పిల్లల్లో తీవ్ర రక్తహీనత....**

సదస్సులో డీఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో అవగాహన లోపం వల్ల ఈ వ్యాధిని గుర్తించడంలో ఆలస్యమవుతోందని, ఫలితంగా వ్యాధి తీవ్రత ప్రమాదకరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాధితో పుట్టే పిల్లలు తీవ్రమైన రక్తహీనత (ఎనిమియా) బారిన పడి, తరచూ అస్వస్థతకు గురవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని 12 వారాల లోపు ఉన్న గర్భిణీ స్త్రీలందరికీ తప్పనిసరిగా సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ టెస్టులు చేయాలి. ఆరోగ్య సిబ్బంది తమ క్షేత్రస్థాయి గృహ సందర్శనల్లో ఈ వ్యాధి లక్షణాలపై ప్రజలకు విడమరిచి చెప్పాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ప్రతి ఒక్క బాధితుడిని గుర్తించి మెరుగైన ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదవుతున్న గర్భిణీ స్త్రీలందరికి సకాలంలో రక్త పరీక్షలు నిర్వహించేలా ఆరోగ్య సిబ్బంది బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా అదనపు లెప్రసీ అధికారి డాక్టర్ శంకర్ మాట్లాడుతూ.. వ్యాధి సోకిన తర్వాత వచ్చే ఆరోగ్య సమస్యలు, దానికి అందించాల్సిన అత్యవసర చికిత్సా విధానాలపై సిబ్బందికి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ అశోక్, వెంకటరెడ్డి, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బైరబోయిన బిక్షం, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

## ---పాల్గొన్న సర్పంచ్ మాజీ ఎంపీపీ

**అక్షరకలం చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథులుగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీవెనలు అందుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉప్పరగొని యాదయ్య, మాజీ అధ్యక్షుడు నిమ్మల నాగేష్ ముదిరాజ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు, గునిగంటి రాజు గౌడ్, మారగోని శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.





# రికార్డుల మాయం.. నకిలీ రశీదులతో అక్రమాలు

## పలివేల పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

## షోకాజ్ నోటీసును బేఖాతరు చేయడంతో కలెక్టర్ చంద్రశేఖర్ కఠిన చర్యలు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో పాటు, నకిలీ రశీదు పుస్తకాలు సృష్టించి అక్రమాలకు పాల్పడిన మునుగోడు మండలం, పలివేల గ్రామ పంచాయతీ గ్రేడ్-×ఽ కార్యదర్శి (ప్రస్తుతం చందూరు మండలం, సిర్‌దేపల్లి పంచాయతీలో ఉంటూ ప్రసూతి సెలవులో ఉన్న) ని సస్పెండ్ చేస్తూ నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఈనెల 15వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్ నెం. 22/2026–బి1 ద్వారా అధికారిక ఆదేశాలు వెలువడ్డాయి.

**అక్రమాలు.. తీవ్ర నిర్లక్ష్యం..**


పలివేల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో రికార్డులను సరిగా నిర్వహించలేదని, విచారణ అధికారికి కీలక పత్రాలను సమర్పించకుండా విఫలమయ్యారని తేలింది. అంతటితో ఆగకుండా, ఖాళీ స్థలాలకు ఇండ్ల నంబర్లు కేటాయించి, నకిలీ రశీదు పుస్తకాలను సృష్టించి అక్రమంగా ఇంటి పన్నులు వసూలు చేసినట్లు ఉన్నతాధికారుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

**షోకాజ్ నోటీసుకు బేఖాతరు..**

ఈ తీవ్రమైన ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ గత మార్చి 31న ఆమెకు షో-కాజ్ నోటీసు జారీ చేశారు. అయినప్పటికీ, పంచాయతీ కార్యదర్శి నిర్దేశిత గడువులోగా ఎలాంటి వివరణ సమర్పించలేదు. విధుల్లో ఇటువంటి ఘోర నిర్లక్ష్యం వహించడం, విచారణకు సహకరించకపోవడాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్, సివిల్ సర్వీసెస్ ( సిసిఏ ) నిబంధనలు 1991, రూల్ 8(1) ప్రకారం ఆమెను తక్షణమే సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణా చర్యలకు ఆదేశించారు.

**-హెడ్‌క్వార్టర్స్ దాటి వెళ్లొద్దు..**

సస్పెన్షన్ కాలంలో సదరు ఉద్యోగి ముందస్తు అనుమతి లేకుండా మండల కేంద్రాన్ని విడిచి వెళ్లరాదు. నిబంధనల ప్రకారం పంచాయతీ కార్యదర్శి కి జీవనభృతి అందుతుంది. ఈ ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి, నివేదిక సమర్పించాలని మునుగోడు, చండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఘటన స్థానిక పంచాయతీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కలెక్టర్ ఉత్తర్వుల ద్వారా స్పష్టంచేశారు.



1

GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR(Pt.Wing), NALGONDA
PRESENT: SRI. B. CHANDRASHEKAR, I.A.S.

Proc. No. 22/2026-B1(Pts.) Dated: 15-06-2026

Sub:- ESTABLISHMENT – Panchayat Secretaries – Gram Panchayats – Smt. SJ Manasa, Panchayat Secretary, Gr- IV, Gram Panchayat, Palivela of Munugode Mandal – Now working in Gram Panchayat, Sirdepally of Chandur Mandal (Now on Maternity leave) – Failed in maintenance and updation of Gram Panchayat records and not produced some records to the Enquiry Officer – Created fake Receipt Books and collected House Tax for open plots – Show- Cause Notice issued – Not submitted explanation in time – Placed under suspension – Orders – Issued.

Read:- 1. The Divisional Panchayat Officer, Nalgonda Lr. No. 01/2026/B dt: 19-02-2026.
2. The District Collector (Pt. Wing), Nalgoda Show- Cause Notice No.22/2026-B1(Pts) dt: 31-03-2026.

\>>>><<<

ORDER:

Whereas, it has come to the notice of the undersigned who is the Competent Authority that, Smt. SJ Manasa, Panchayat Secretary, Gr- IV, Gram Panchayat, Palivela of Munugode Mandal, now working in Gram Panchayat, Sirdepally of Chandur Mandal (Now on Maternity leave) has failed in maintenance and updation of Gram Panchayat records, created fake Receipt Books and issued house numbers for open plots and collected House Tax, in this regard a Show- Cause Notice has been issued and not submitted explanation in time, which shows her gross negligence in discharging of her legitimate duties.

And whereas, the disciplinary proceedings against Smt. SJ Manasa, Panchayat Secretary, Gr- IV, Gram Panchayat, Palivela of Munugode Mandal, now working in Gram Panchayat Sirdepally of Chandur Mandal (Now on Maternity leave) are contemplated.

And whereas the under signed, after careful consideration of the available material and having due regard to the circumstances of the case is satisfied that, it is necessary to place Smt. SJ Manasa, Panchayat Secretary, Gr- IV, Gram Panchayat, Palivela of Munugode Mandal, now working in Gram Panchayat Sirdepally of Chandur Mandal (Now on Maternity leave) I under suspension.

Now, therefore in exercise of the powers conferred by sub-rule (1) of rule 8 of Civil Services (CCA) Rules, 1991, the undersigned hereby place Smt. SJ Manasa, Panchayat Secretary, Gr- IV, Gram Panchayat, Palivela of Munugode Mandal, now working in Gram Panchayat Sirdepally of Chandur Mandal (Now on Maternity leave) under suspension with immediate effect and she shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings.

It is further ordered that, during the period of suspension this order remains in force, Smt. SJ Manasa, Panchayat Secretary, Gr- IV, Gram Panchayat, Palivela of Munugode Mandal, now working in Gram Panchayat, Sirdepally of Chandur Mandal (Now on Maternity leave) shall be in the Mandal head quarter and the said individual shall not leave the head quarters without obtaining the prior permission of the undersigned.

During the period of suspension the individual is eligible for subsistence allowance as per C.C&A rules in force.

The Mandal Parishad Development Officer, Munugode and Chandur are requested to take necessary action accordingly and report compliance.

## లో ఓల్టేజ్ సమస్య కి పరిష్కారం. డా.,తెల్లం.వెంకటరావు,





**అక్షర కలం / భద్రాచలం**

విద్యుత్ శాఖ సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈరోజు విద్యుత్ శాఖ తరపునభద్రాచలంపట్టణంలోఇండస్ట్రియల్ ఏరియాలో లో వోల్టేజ్ సమస్య తీర్చడం కోసం నూతనంగా ఏర్పాటుచేసినవిద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఓపెన్ చేయడానికి భద్రాచలం డి ఈ.కే.జీవన్ కుమార్,అధ్యక్షతనముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటిభద్రాచలంశాసనసభ్యులుగౌర వనీయ"ులుతెల్లం.వెంకటరావు,చేతుల మీదుగా ట్రాన్స్ఫర్ ఓపెన్.చేయడంజరిగింది.ఈక ార్యక్రమానికిభద్రాచలం సర్పంచ్ పునేం.కృష్ణ దొర,మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు పార్టీనాయకులుమరియు విద్యుత్ శాఖఎడిఈ.నరసింహారావు,మరియుఎ ఈ,రాజారావు,వెంకట్రాజు,రామకృష్,ఉదయ,రత్నకుమార్,త్రినాద్రెడ్డి,కలీం,శంకర్,యుగం ధర్,మరియు ఇతర సిబ్బంది పాల్గొనడంజరిగింది.

## ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి.సత్యనారాయణ పిలుపు.

**అక్షర కలం / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :-**



భారత రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులుడనియోజకవర్గ ఇంఛార్జ్ బాణోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అయితా ఫంక్షన్ హా ల్లో ఆదివారం 21-06-2026 నాడు ఉదయం 09:00 గం.లకు నిర్వహిస్తున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ )మరియు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ ఇల్లందు నియోజకవర్గ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పలు సూచనలు దిశా నిర్దేశం చేస్తారని కావున నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి బూతుకు చెందిన మొత్తం 578 మంది బూతు లెవెల్ ఏజెంట్స్ ఖచ్చితంగా ఈ యొక్క అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని పార్టీ సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు తెలియజేసే పలు సూచనలు తెలుసుకొని రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

## ఎరువులు, విత్తనాల దుకాణాలపై పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు...




**అక్షరకలం /కారేపల్లి:**

నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను కట్టడి చేస్తూ..నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందేలా చూడడం కోసం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లి మండలంలోని పలు ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని కారేపల్లి ఎస్సై గోపి, వ్యవసాయ శాఖ ఏవో అశోక్ తెలిపారు.విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## తక్కువ నీటి పంటల సాగుతోనే మేలు

**వ్యవసాయ అధికారి ఏఈఓ గీత**

**అక్షర కలం సిద్దిపేట జూన్ 19:**



ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున,రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి వి.గీత సూచించారు.శుక్రవారం అక్కెనపల్లి గ్రామంలో రైతులకు ఎల్ నినో ప్రభావం-ముందస్తు జాగ్రత్తల అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షాలు ఆలస్యమయ్యే సూచనలు ఉన్నందున రైతులు పంటల మార్పిడి (వైవిధ్యీకరణ) పాటించాలన్నారు.రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి పెట్టాలని కోరుతూ వ్యవసాయ శాఖ రూపొందించిన అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు.రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

## శ్వాసకోశ లేదా గుండె వైఫల్యంతో బాధపడుతున్న వారికి యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలో అత్యాధునిక పద్ధతిలో వైద్యం

### ఇప్పటివరకు ఎక్స్ ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (ఎక్మో ) ద్వారా కొన్ని వందల కేసులు పరిష్కారం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ సీనియర్ డాక్టర్ వై.సూర్య ప్రకాష్ వీదీదూ , ఐచీదీ , ×ఐజఐవీ , ఖీజఐూ (ఖూూ) మాట్లాడుతూ సాధారణ చికిత్సలు సరిపోని పరిస్థితులలో ప్రాణాలను కాపాడటంలో అధునాతన క్రిటికల్ కేర్ విధానాలలో ఎక్మో (జుజమీూ) ఒకటి . శ్వాసకోశ లేదా గుండె వైఫల్యంతో బాధపడుతున్న పేషేంట్లకు ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (జుజమీూ) లాంటి సాంకేతికతలు ప్రాణాలను నిలబెట్టే పరిష్కారాలుగా మారాయి అని కృత్రిమ గుండె , ఊపిరితిత్తుల లాగా పనిచేస్తూ ఎక్మో (జుజమీూ) శరీరంలోని ముఖ్యమైన అవయవాల పనితీరుకు మద్దతు ఇస్తుంది , తద్వారా పేషెంట్ శరీరం కోలుకోవడానికి తగిన సమయం లభిస్తుంది . అలాగే , పారాక్వాట్ విషప్రభావం , డ్రగ్ ఓవర్డోస్ వంటి తీవ్రమైన విషప్రభావాల కేసులను నిర్వహించడంలో ప్రత్యేక డయాలసిస్ మరియు ఎక్మో (జుజమీూ) థెరపీలు ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు . ఒకప్పుడు ఇలాంటి పరిస్థితుల్లో ప్రాణాపాయం ఎక్కువగా ఉండేది . గత దశాబ్ద కాలంలో క్రిటికల్ కేర్ వైద్యరంగంలో సాధించిన అద్భుతమైన ప్రగతి ఈ అత్యాధునిక విధానాలు . ఇవి ప్రాణాంతక పరిస్థితుల నుంచి బయటపడేలా పనిచేస్తున్నాయని తెలిపారు . యశోద ఆసుపత్రి అధునాతన క్రిటికల్ కేర్ మౌలిక సదుపాయాలు , మల్టీడిసిప్లినరీ నిపుణులు , ఎవిడెన్స్ - బేస్డ్ ట్రీట్మెంట్ ప్రోటోకాల్స్లో లో ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే ఉంది . ఐసీయూ అవేర్నెస్ వంటి కార్యక్రమాల ద్వారా ఆధునిక ఇంటెన్సివ్ కేర్ ప్రాణాలను ఎలా కాపాడుతుంది మరియు రోగులు కోలుకోవడంలో ఇది పోషించే కీలక పాత్ర గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసామని అన్నారు . ఈ కార్యక్రమంలో వీటీ. శ్రీధర్ రావు , పరమేశ్ , నాగార్జున , బాలకృష్ణ పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే పాయం సమక్షంలో కాంగ్రెస్ లోకి భారీ చేరికలు...





### పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**అక్షర కలం/ పినపాక.**

పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి కరకగూడెం మండలంలో మరింత బలం చేకూరింది.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని రాళ్లవాగు పెద్దమ్మ తల్లి గుడి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం గ్రామపంచాయతీకి చెందిన ఇండిపెండెంట్ ప్రజాప్రతినిధులు సర్పంచ్ కల్తీ విజయ్, ఉపసర్పంచ్ స్వర్ణలత, నలుగురు వార్డు సభ్యులతో పాటు 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.అలాగే బట్టుపల్లి గ్రామపంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు ఆవుదొడ్డి శ్రీనివాస్, రామారావు మాటూరి,ఉప్పలి నాగేష్, మాటూరి బాబు తదితరు లతో పాటు 15 కుటుంబా లు కాంగ్రెస్ పార్టీలో చేరి తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్త లకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతు న్నారని అన్నారు. ప్రజల ఆశయా లకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభు త్వం పనిచేస్తోందని, పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ కరకగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడా నికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు లు ఇక్బాల్ హుస్సేన్, జిల్లా నాయకులు ఎర్ర సురేష్, ముఖ్య నాయకులు రాందాస్ నాయక్, జలగం కృష్ణ, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కన్నాయిగూడెం గ్రామ పెద్దలు కోడెం నాగేశ్వరావు, ఓకే కేశవరావు, కలం లక్ష్మయ్య, కలం నాగేశ్వరావు, ఇరప బుచ్చయ్య, ఇరప వెంకటనరసయ్య, కలం నరసయ్య, కలం సాగర్, కలం సాంబమూర్తి, తోలం రమేష్, కోడెం రామారావు, ఓకే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'దేశ భవితకు దిక్సూచి రాహుల్ గాంధీ'

### - భావి భారత ప్రధానిగా చూడడమే ప్రజల ఆకాంక్ష

### - మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని, ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తుంబూరు దయాకర్రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ త్వరలోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపక్షపాతి అయిన ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, పార్టీ ముఖ్య నాయకులు మద్ది వీరారెడ్డి, వెంకట్కృష్ణ, ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, రంజిత్ నాయక్, రవి, చల్లా కృష్ణ, పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్స్ ఆరెంపుల బద్రిసాయి, బొడ్డు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.





## పేదల సొంతింటి కల సాకారం కాంగ్రెస్ తోనే...

### ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట జూన్ 19:**

మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఐదు ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కుర్ర ఎల్లయ్య, కర్రె సుజాత-నాగరాజు, ఆఫ్రిన్ బేగం నవాజుద్దీన్, తిప్పర బోయిన మమత-సాయికుమార్, సిద్ధి రంగీల-నరేష్ కుటుంబాలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో రెండో విడతలో మరిన్ని ఇందిరమ్మ గృహాలకు త్వరలోనే మంజూరు చేసి నిరుపేదలకు తమ సొంతింటి కల నెరవేరేలా రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధిని భూపతి గౌడ్ మాజీ సర్పంచ్, అల్వాల గ్రామం మాజీ సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్, ఏఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ జహంగీర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ పూదూరి మహేష్, గ్రామ అధ్యక్షులు రత్నారెడ్డి, కనకయ్య, యాదగిరి, నాగరాజు, నవాజుద్దీన్, బాలు,బాలరాజు రాములు, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నీట్ (యూజీ)--2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ (యూజీ)--2026 పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 9 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,924 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955